వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 215 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|


## బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్
## శ్రీతరిగొప్పుల మహేందర్ ప్రజాపతి గారికి
## మంచిర్యాల జిల్లా జన్నారం మండల బీసీ నాయకుల హార్దిక శుభాకాంక్షలు

బీసీ కులాల ధైర్యవంతులారా కదిలి రండి హలో బీసీ చలో వరంగల్ నినాదముతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో జరిగే బిసి రాజకీయ యుద్ధభేరికి భయపడకుండా ధైర్యంగా పౌరుషంగా సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు తరలిరావాలని కోరుతున్నాము త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి జనరల్ స్థానాలలో బీసీ అభ్యర్థులను గెలిపించుకొనుటకు బిసి గ్రామీణ స్థాయి నాయకులందరూ పట్టుదలతో కృషి చేయాలని మనవి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

















వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 215 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-



## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

- 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

న్యూఢిల్లీ,
నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల -మిగతా 3 లో




# రూ.50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

### దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్

- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,
వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక -మిగతా 3 లో



## ఇదో దివాళాకోరు బడ్జెట్

- బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,
బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, -మిగతా 3 లో



## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

- ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది -మిగతా 3 లో

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం



- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్


హైదరాబాద్,
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. -మిగతా 3 లో



## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

- బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

హైదరాబాద్,
తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు. -మిగతా 3 లో



## ఆప్‌ను ఈ ఎన్నికల్లో ఊడ్చి పారేయండి

- బీజేపీకి అవకాశం ఇస్తే అందలం ఎక్కిస్తాం
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

న్యూఢిల్లీ,
దేశ రాజధాని నగరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ వ్యతిరేక వేవ్ నడుస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు ఆ పార్టీని చీపురుతో ఊడ్చేసి తరుముతారని జోస్యంచెప్పారు. శనివారం ఆయన ముస్తాఫాబాద్‌లో -మిగతా 3 లో

## బీజేపీతో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం

- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కేటీఆర్



హైదరాబాద్,
జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి -మిగతా 3 లో



## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

- ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోల హతం

రాయపూర్,
ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు -మిగతా 3 లో

# మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు

**త్రివేణి సంగంలో పుణ్యస్నానాలు**



**ప్రయాగ్‌రాజ్**
ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు హాజరై త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రష్యా, ఉక్రెయిన్, అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్ , కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవియా, తదితర 77 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి వచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కుంభమేళాను సందర్శించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆయనకు స్వాగతం పలికారు. లిథువేనియా రాయబారి డయానా మికెవిసీన్ మాట్లాడుతూ తనకు భారత్‌తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని అన్నారు. అయితే కుంభమేళాలకు వెళ్లే అవకాశం ఎప్పుడూ రాలేదని , ఇప్పుడు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. నేపాల్ రాయబారి మాట్లాడుతూ కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ మాట్లాడుతూ కుంభమేళాలో తాము పాల్గొనడానికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అనుమతిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తనకు జీవితాంతం గుర్తుండి పోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కేవలం హిందువులే కాకుండా ప్రపంచ దేశాల ప్రజలు ఇందులో పాల్గొనడం భారత సంస్కృతి గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు. తొక్కిసలాట సంఘటనతో అప్రమత్తమైన యోగి సర్కారు , భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు పలు చర్యలు చేపట్టింది. కుంభ్ ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది. వీవీఐపీ, స్పెషల్ పాస్‌లను కూడా రద్దు చేస్తున్నట్టు ఆదేశాలు జారీ చేసింది.


# తిరుమల కోటా దర్శనాల్లో మార్పు

**-4న రథసప్తమి వేడుకలు**
**-4వ తేదీ జరిగే దర్శనాలను 11వ తేదీకి మార్పు**



**తిరుమల,**
తిరుపతి భక్తులకు దర్శనాన్ని సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా అందిస్తోన్న స్థానిక కోటా కూడా ఎంతో కీలకమని చెప్పవచ్చు. ఈ కోటా ద్వారా ప్రతి నెలలో మొదటి మంగళవారం భక్తులు తిరుమల, తిరుపతిలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించవచ్చు. అయితే ఈనెలలో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్టు టీటీడీ ప్రకటించింది. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేదీన రథసప్తమి పర్వదినం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కోటా దర్శనాలు మార్చడమైనది. గతంలో జరగాల్సిన 4వ తేదీన జరిగే దర్శనాలను 11వ తేదీ, రెండో మంగళవారానికి పొడిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ ఈ మార్పులను చేయడం జరిగింది. తాజా మార్పుల ప్రకారం తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియం ద్వారా 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. ఈ టోకెన్లను భక్తులు 9వ తేదీన తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. భక్తులు ఈ మార్పు గురించి ముందుగానే తెలియజేసినట్లుగా టోకెన్లు పొందేందుకు మరిన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా టీటీడీ సూచిస్తోంది. భక్తులు తమ స్థానిక కోటా దర్శనం కోసం తిరుమల లేదా తిరుపతిలోని ప్రత్యేకమైన కేంద్రాల్లో 9వ తేదీ ఆదివారం టోకెన్లను పొందవచ్చు. జారీ చేయబడ్డ టోకెన్లు మాత్రమే తగిన సదుపాయాలను కలిగి ఉంటాయి. భక్తులు ఈ మార్పులపై అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, తమ దర్శనాలను సకాలంలో పూర్తి చేయడానికి ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ విధంగా టీటీడీ తిరుమల, తిరుపతి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటోంది.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం



**వికారాబాద్,**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిగి నియోజకవర్గంలో పర్యటించారు. పూడూరు మండలం సోమన్‌గుర్తి గేటు వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. కేటీఆర్‌కు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో పోటీ

**-భారత్‌లోనూ 500 కోట్లతో ఎక్సలెన్స్ సెంటర్**



న్యూఢిల్లీ,
ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా. ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చ్, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్సలెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు. 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

# బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం

**-దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు**
**-ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు**
**-నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం**
**- మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్,**
దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

# వైద్య విద్యార్థులకు శుభవార్త

**-ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు**
**-రానున్న ఐదేళ్లలో 75వేల సీట్లక బడ్జెట్‌లో గ్యారెంటీ**



**న్యూఢిల్లీ,**
: వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్‌న్యూస్ చెప్పారు. ఆయా ఐఐటీలలో సీట్ల సంఖ్యను రానున్న 10 ఏళ్లలో వందశాతం పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్

**రెండ్రోజుల పాటు ఢిల్లీలో మకాం**



**హైదరాబాద్,**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# రూ. 50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

(మొదటి తరువాయి)

బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ. 12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్‌ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ. 30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జీఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

(మొదటి తరువాయి)

అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.


## బిజెపితో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం

(మొదటి తరువాయి)

పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్‌ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్‌ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబందంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు.

## ఆప్‌ను ఈ ఎన్నికల్లో ఊడ్చి పారేయండి

(మొదటి తరువాయి)



జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడు ఆ పార్టీ పాలన నుంచి దిల్లీని విముక్తి చేయాల్సిన సమయం వచ్చింది. మద్యం మాఫియా నుంచి విముక్తి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నిజాయితీ లేని వ్యక్తుల్ని తరిమికొట్టాల్సిన సమయమిది. ఈసారి మోదీకి ఒక ఛాన్స్ ఇవ్వండి. ఈ ఐదేళ్లలో ప్రపంచంలోనే ఉత్తమ రాజధాని నగరంగా దిల్లీని తీర్చిదిద్దుతాం‘ అన్నారు. ‘ఆప్ పదేళ్లుగా అధికారంలో ఉంది. దిల్లీలో 3జీ (మోసపూరిత ప్రభుత్వం, చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించే ప్రభుత్వం, అవినీతి ప్రభుత్వం) నడుస్తోంది. యమునా నదిలో నీటిని హరియాణా ప్రభుత్వం విషతుల్యం చేసిందని కేజీవ్రాల్ ఆరోపించారు. కేజీవ్రాల్ జీ.. హరియాణా ప్రభుత్వం విషం కలపలేదు.. మీరే కాలుష్యాన్ని వ్యాప్తి చేసి యమునను విషపూరితం చేశారు. ఆ నదిని శుభ్రం చేస్తామని, ఛట్ పూజను ఘనంగా నిర్వహిస్తామని, యమునా నదిలో స్నానం చేస్తానని గతంలో చెప్పారు. కానీ, నేటికీ అలా జరగలేదు. దిల్లీ ప్రజల డబ్బుతో రూ.కోట్ల విలువ చేసే ఇల్లు నిర్మించుకోవడమే కాదు.. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. దిల్లీని డంపింగ్ యార్డులా మార్చేశారు. వర్షాలు వస్తే.. దిల్లీ ఓ మురికినీటి సరస్సుగా మారుతోంది. దీంతో వ్యాధులు ప్రబలుతున్నాయి అని దుయ్యబట్టారు.

## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

(మొదటి తరువాయి)

ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ. 12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ. 12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్థన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

## ఇదో దివాళాకోరు బడ్జెట్

(మొదటి తరువాయి)

ఈ విషయంలో కేందప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది‘ అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి. ఇది కేవలం రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కేంద్రంలోని భాజపా పన్నుతున్న కుట్రేనంటూ ఆరోపించాయి. మరోవైపు, ఈ బ్జడెట్‌పై ప్రధాని మోదీ సహా భాజపా నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలమ్మను కొనియాడారు. పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బ్జడెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శిస్తూ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

(మొదటి తరువాయి)

తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్‌ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు

## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

(మొదటి తరువాయి)

ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ. 17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్‌ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు‘ అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

(మొదటి తరువాయి)

నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

## సంపాదకీయం

# ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?

కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుమతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్ప ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాస్తిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్దిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి.

# ఉచితాల ఊబిలో 'రుణ భారతం'!



తాకట్టులో భారతదేశం' అనే పుస్తకాన్ని వామపక్ష అతివాది తరిమెల నాగిరెడ్డి నాలుగున్నర దశాబ్దాల క్రితమే రాశారు. సిద్ధాంతాల ప్రాతిపదికన ఆయన అప్పట్లో 'ఇండియా మార్ట్‌గేజ్డ్' పేరిట ఇంగ్లీషులో ఈ పుస్తకం రాశారు. తరిమెల నాగిరెడ్డి మరెవరో కాదు! మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి స్వయానా బావమరిది. శాసనసభ సభ్యుడిగా ఎన్నికైన ఆయన ఈ వ్యవస్థ పట్ల విరక్తితో తన రాజీనామాను ప్రకటిస్తూ శాసన సభలో చేసిన ప్రసంగం స్ఫూర్తిదాయకం. ఇప్పుడు ఈ ప్రస్తావన ఎందుకంటే... ఐదు దశాబ్దాల తర్వాత ప్రస్తుతం మన రాజకీయ పార్టీలు ఎన్నికల్లో విజయం కోసం చేస్తున్న హామీలు, ఉచితాల పేరిట ప్రకటిస్తున్న పథకాలను చూస్తుంటే నిజంగానే భారతదేశం తాకట్టులోకి వెళ్లడానికి ఎంతో కాలం పట్టదన్న భావన ఏర్పడుతోంది. ఢిల్లీ ఎన్నికల సందర్భంగా మూడు ప్రధాన రాజకీయ పార్టీలైన ఆమ్ ఆద్మీ పార్టీ, భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలు పోటీపడి మరీ ఉచితాలను ప్రకటిస్తున్నాయి. అప్పుచేసి పప్పు కూడు పెడతామని ఆర్భాటంగా చెబుతున్నాయి. ఏదో ఒక పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రజల నెత్తిన అప్పుల భారం మోపే హక్కు రాజకీయ పార్టీలకు ఎవరిచ్చారు? రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చేందుకు ప్రాంతీయ పార్టీలతోపాటు జాతీయ పార్టీలు కూడా ఉచితాల విషయంలో బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నాయి. ఉచితాలను అరికట్టే బాధ్యత తీసుకోవడానికి ఒక్క వ్యవస్థ కూడా ముందుకు రావడం లేదు. ఈ అంశం ఎన్నికల కమిషన్ చూసుకోవాలని సుప్రీంకోర్టు తప్పించుకుంటోంది. ఎన్నికల కమిషన్ కూడా తానేమీ చేయలేనని, రాజకీయ పార్టీలే స్వీయ నియంత్రణ పాటించాలని చేతులెత్తేస్తోంది. పులి మీద స్వారీ చేస్తున్న రాజకీయ పార్టీలు ఈ ఉచితాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాలని బలంగా కోరుకుంటున్నప్పటికీ ఆ పని మాత్రం తాము చేయలేమని చెబుతున్నాయి.

**సాధించిందేమిటి?**

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ దేశంలో పేదరికం పెరిగిందనుకోవాలా? అభివృద్ధి జరగలేదని భావించాలా? అంటే తమ ఏలుబడిలో అభివృద్ధి బుల్లెట్ ట్రైన్‌లా పరుగులు తీసిందని ఇవే రాజకీయ పార్టీలు గొప్పలు చెప్పుకొంటున్నాయి. నిజంగా అభివృద్ధి జరిగితే ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి కదా? అలాంటప్పుడు ఉచితాల అవసరం ఏమిటి? అంటే సమాధానం దొరకదు. ఢిల్లీలో ఆప్ రెండు పర్యాయాలుగా అధికారంలో ఉంది. అయినా ఈ ఎన్నికల్లో మరిన్ని ఉచితాలు ప్రకటించారంటే తమ ఏలుబడిలో పేదరికం పెరిగిందని అంగీకరిస్తారా? ఉపాధి కోసం సమీప రాష్ట్రాల ప్రజలు దేశ రాజధాని ఢిల్లీకి వలస వస్తున్నారు. ఢిల్లీలో ఉపాధి లభించని పక్షంలో ఈ వలసలు ఉండవు కదా! అయినా నిరుద్యోగ భృతి ఇస్తామనడం ఏమిటి? పన్నుల రూపంలో ప్రజలు చెల్లించే డబ్బును దానకర్ణుల వలె పంచిపెట్టే అర్హత, హక్కు రాజకీయ పార్టీలకు ఉంటుందా? అంటే సమాధానం దొరకదు. ఢిల్లీ వార్షిక బడ్జెట్ 75 వేల కోట్ల రూపాయల వరకు ఉంటుంది. ప్రస్తుత ఎన్నికల్లో ఒక్క రాజకీయ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే 40 వేల కోట్ల రూపాయలకు పైగా అవసరం. ఇదెలా సాధ్యం? అదేమంటే అప్పు చేస్తామంటున్నారు. మన రాజ్యాంగ నిర్మాతలు ఈ విపరీత పోకడలను ఊహించే కాబోలు రాష్ట్రాలు అప్పులు చేయడానికి కూడా పరిమితులు పెట్టారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్టుగా ఈ పరిమితులకు రాష్ట్రాలు తూట్లు పొడుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలలో అనుకూల ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఈ పరిమితులను పట్టించుకోకుండా అప్పులు చేసుకోనిస్తోంది. రాష్ట్రాలు మాత్రమే కాదు%-% కేంద్ర ప్రభుత్వం కూడా విచ్చలవిడిగా అప్పులు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పు ప్రస్తుతం కోటీ 81 లక్షల 74 వేల 284 కోట్లకు చేరింది. అంటే దాదాపు రెండు కోట్ల కోట్ల రూపాయలకు అప్పు పెరగబోతోంది. రాష్ట్రాలు చేసిన అప్పులు కూడా కలుపుకొంటే ఈ మొత్తం రెట్టింపు అవుతుంది. రాష్ట్రాలు అప్పుపాలై బలహీనపడితే కేంద్రం కూడా బలహీనమవుతుంది. ఇటు రాష్ట్రాలు, అటు కేంద్రం అప్పులు చేసుకుంటూ పోతే ఆ అప్పు ఎవరు తీర్చాలి? ఏదో ఒకరోజు దేశం దివాలా తీయదన్న గ్యారంటీ ఉందా? మన పొరుగున ఉన్న శ్రీలంకలో ఏం జరిగిందో చూశాం. ఒకప్పుడు సంపన్న దేశంగా ఒక వెలుగు వెలిగిన వెనెజువెలాలో ఉచితాల భారం పెరిగి ఇప్పుడు అక్కడి ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. పట్టెడన్నం కోసం పడుపు వృత్తి చేయడానికి కూడా వెనుకాడని దుర్భర పరిస్థితులున్నాయి. ఇప్పుడు మన దేశంలో ఎన్నికల సందర్భంగా ఇస్తున్న హామీలు అమలు చేసుకుంటూ పోతే ఈ అప్పులు రెట్టింపు అవడానికి ఎంతో సమయం పట్టదు.

**గెలిపించేది పథకమేనా?**

ప్రతి ఎన్నికల్లో ఒక కొత్త పథకాన్ని రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్నాయి. ఎంత గొప్ప పథకమైనా దాని ప్రభావం ఒక ఎన్నికకు మాత్రమే పరిమితమవుతోంది. ఐదేళ్ల తర్వాత జరిగే ఎన్నికలకు మరో కొత్త పథకం ప్రకటించాల్సిన పరిస్థితి. 1983లో తెలుగుదేశం పార్టీని ప్రారంభించిన ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రకటించి అధికారంలోకి వచ్చారు. 1989 ఎన్నికల్లో అధికారంలో కొనసాగడానికి ఈ పథకం అక్కరకు రాలేదు. ఆయన అధికారం కోల్పోయారు. అప్పుడు ఉమ్మడి రాష్ట్ర బడ్జెట్ పది వేల కోట్లు మాత్రమే. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అప్పట్లో విప్లవాత్మక సంక్షేమ పథకంగా పేరొందింది. ఇప్పుడు విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాల బడ్జెట్‌లను కలిపితే ఐదు లక్షల కోట్ల రూపాయలు ఉంటుంది. నాలుగు దశాబ్దాల తర్వాత ఇప్పుడు రూపాయికే కిలో బియ్యం ఇవ్వడం వాంఛనీయమా? ఇప్పటి దాకా దక్షిణాది రాష్ట్రాలకే పరిమితమైన ఉచితాల వెర్రి ఇప్పుడు ఉత్తరాది రాష్ట్రాలకు కూడా విస్తరించింది. దాని పర్యవసానమే ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఫ్రీ హామీలు! దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఉత్తరాది రాష్ట్రాల ఆదాయం తక్కువ. ఇప్పుడు అక్కడ కూడా అప్పులు చేసి ఉచితాలు ఇచ్చుకుంటూ పోతే దేశం దివాలా తీయడానికి ఎంతో కాలం పట్టకపోవచ్చు. ఉచితాలకు తాను వ్యతిరేకమని ప్రకటించుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఇప్పుడు కళ్లు మూసుకుంటున్నారు. ఆయన నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ కూడా ఉచితాల విషయంలో పోటీ పడుతోంది. మహారాష్ట్రలో ప్రతి మహిళకూ నెలకు రెండు వేల రూపాయలు ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు ఢిల్లీలో ఒక్క మహిళకు నెలకు రెండున్నర వేలు ఇస్తామని ప్రకటించారు. పేదరికానికి నిర్వచనం మార్చి ఓట్లు కొల్లగొట్టేందుకు ఉచితాలను ప్రకటిస్తున్నారు. అంతిమంగా ఇది భారతదేశాన్ని పేద దేశంగా మార్చివేయదా? రాజకీయ పార్టీలు ఆయా ఎన్నికల్లో ప్రకటిస్తున్న ఉచితాలు ప్రజలకు హక్కుగా మారిపోతున్నాయి. దీంతో కొత్త పథకాల అన్వేషణ కొనసాగుతోంది. సంక్షేమం పేరిట అడ్డగోలుగా ప్రకటిస్తున్న పథకాల వల్ల రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కుప్పకూలుతోంది.

**అమలులో అష్ట కష్టాలు...**

ఎన్నికల్లో ప్రకటించిన పథకాలను అమలు చేయగలుగుతున్నారా అంటే అదీ లేదు. దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల విషయమే తీసుకుందాం! కర్ణాటకలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరిట పథకాలు ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేక గుడ్లు తేలేస్తున్నారు.

# మహావిషాద కారకులెవ్వరు!



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో సామాన్యభక్తులు అంతమంది మరణించడం, క్షతగాత్రులవడం మహా విషాదాన్ని నింపింది. కుంభమేళాలు, జాతరలు, పుణ్యస్నానాలు కొత్తగా జరుగుతున్నవేమీకాదు. కానీ వీటిపైనున్న విశ్వాసాలు మరింత పెంచి మూఢత్వంలోకి తీసుకువెళ్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఎవరి నమ్మకాలు వారికుంటాయి. అయితే ప్రభుత్వమే ఆ నమ్మకాలను ప్రచారం చేసి ప్రజల్ని పెద్దఎత్తున సమీకరించడం, అలాంటి సమూహ సమ్మర్థంలో తొక్కిసలాటలు చోటుచేసుకుని సామాన్యులు బలి కావటం అత్యంత విషాదకరం. దాదాపు 40కోట్ల మంది ప్రజలు కుంభమేళాకు వస్తారని అంచనావేసిన ప్రభుత్వం దానికి సరిపడ ఏర్పాట్లు, సౌకర్యాలు, జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్లనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇలాంటి మతసమీకరణ క్రతువును తమ రాజకీయ స్వార్థానికి వినియోగించుకోవాలని చూస్తున్నవారూ ఈ నష్టానికి బాధ్యులు.

ఒకవైపు అమెరికా ఆర్టిఫిషియల్ ఇంటిజెన్స్ కనుగొని శాస్త్ర సాంకేతికతతో ముందుకుపోతుంటే, మరోవైపు చైనా 'డీప్‌సీక్' తయారు చేసి తన విజ్ఞానానికి పదునుపెడుతున్నది. మనం మాత్రం కాలుష్యపు నీటిలో మునగడం కోసంప్రాణాలనూ పణంగా పెట్టడానికి ముందుకురుకుతున్నాం. పతనం అంచున నిలబడ్డాం. మునగడానికి మనకో మతవిశ్వాసం ఉంది. ముంచడానికొక రాజకీయమూ ఉంది. మునిగి చావడానికి జనాలూ ఉన్నారు. దేవుడు అంటే అందరినీ సమంగా చూస్తాడని కదా అనుకునేది! కానీ వ్యవహారం అలా జరగదు. భక్తుల్లోను వి.ఐ.పి భక్తులూ, వి.వి.ఐ.పి భక్తులూ ఉన్నారు. ఏర్పాట్లలోనూ తేడాలు. సన్యాసులకు, దిగంబర సాధువులకు, సెలబ్రెటీలకు ప్రత్యేక సదుపాయాలు, రక్షణలు. కానీ సాధారణ భక్తుల గోడును వినేవాడెవడు! చివరికి ఆ దేవుడూ వినడు! అందుకే అప్పుడెప్పుడో రచయిత చలం ఇలా అంటాడు. "మీ దేవుడు మీ డబ్బుకి దాసుడు. మీ నంగి పూజలకి, స్వార్థ ప్రార్థనలకీ వశుౄడు. దొంగభక్త పరాధీనుడు" అని. పాపాలను పోగొట్టే దేవుడు ప్రాణాలను కాపాడలేడా! ఈ సందర్భంగా థేరీగాథల సంకలనంలోని రెండున్నర వేలయేండ్ల క్రితపు బౌద్ధ భిక్షుని పాకృతగాథ గుర్తుకువస్తుంది. ఒకదాసి కూతురు నదిలో నీటి కోసం వెళ్లగా అక్కడ ఓ బ్రాహ్మణుడు నదిలో మునగడం చూసి- మేము యజమానురాలి తిట్లకు, శిక్షలకు భయపడి నదిలోకి రాక తప్పలేదు. కాళ్లూ చేతులు వణికే చలిలో నీవు దేవునికి భయపడి నీటిలో మునుగుతున్నావెందుకు అని ప్రశ్నిస్తుంది. అప్పుడా బ్రాహ్మణుడు నదీస్నానం వల్ల సర్వపాపాలూ హరిస్తాయి. దుష్కర్మల నుండి విముక్తి లభిస్తుంది అంటాడు. దానికి ఆ దాసీ కూతురు అయితే కప్పలు, మొసళ్లు, నీటిపాములు, జలచరాలన్నీ స్వర్గార్హత పొందిన పుణ్యజీవులా? దొంగలు, దుర్మార్గులు, హంతకులు, ఈ నీరు నెత్తిన చల్లుకుంటే వారి పాపాలు తొలిగి పుణ్యాత్ములవుతారా? నీటికి పాపాలను తొలగించే శక్తుంటే, పుణ్యాలనూ కూడా తొలగిస్తుంది. అనగానే నేను తప్పుచేశాను. నన్ను మీరు ఉత్తమ మార్గంలోకి మళ్లించారని బ్రాహ్మణుడు చెబుతాడు.అంత తార్కికంగా ఆలోచించే ప్రజల వారసులు నేడు పర్వదినాల పేరిట నదుల్లో మునగడానికి వెళ్లి మరణిస్తున్నారు. 1954లో జరిగిన మహాకుంభమేళా తొక్కిసలాటలోనూ వేయిమంది జనులు చనిపోయినప్పుడు అంబేద్కర్ అన్నమాటలు నేటికీ వర్తిస్తాయి. "ప్రపంచంలో ఏ దేశంలో కూడా మతం పట్ల ఇంత అంధభక్తి, వెర్రితనం ఉండదు. పాలకులు ఏం చేస్తున్నారు? పేరు అధికారం కోసం జనాల మూఢ నమ్మకాలని వాడుకుంటున్నారు. మతం కోసం ప్రజలు చనిపోతున్నారు. ఎందుకు? వారు గంగలో స్నానం చేస్తే తమ పాపాలు తొలగిపోతాయని నమ్మేలా చేయబడుతున్నారు.దీనికంటే అజ్ఞానం ఏముంటది?" అని వేలెత్తి చూపాడు. అయినా మనం మారలేదు. 'భక్తి రసం తెప్పలుగా మారుతోంది.

# వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలమ్మ!






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్: ప్రజా స్వేచ్ఛ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ 2025 ఫిబ్రవరి 1, న శనివారం నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరసగా ఎనిమిదో సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టారు.

-ఈ బడ్జెట్ లో సామాన్యుల నుంచి వ్యాపారుల వరకు ఎన్నో ఆశలు పెట్టుకున్నా రు. ఎలాంటి ప్రకటన వస్తుందని,ఎదురు చూస్తూ ఉండగా ఇవ్వాలా ఉదయం 11 గంటలకు బడ్జెట్ ను నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టారు.

-క్లీన్?టెక్ మిషన్ కింద సోలార్, ఈవీ, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహం

-పరిశ్రమలకు ప్రోత్సాహం కోసం నేషనల్ మానుఫ్యాక్చరింగ్ మిషన్

-రూ.30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు

-వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు

-దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు

-సంస్కరణలకు ప్రోత్సాహంగా రాష్ట్రాలకు 5 ఏళ్ల వ్యవధితో వడ్డీ లేని రుణాలు

-జల్ జీవన్ మిషన్ కింద 15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించాం

-ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించేందుకు మరిన్ని నిధులు

-రాష్ట్రాలు, యూటీలతో ఒప్పందం ద్వారా 100 శాతం మంచినీటి కుళాయిలు

-పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులు

-8 కోట్ల మంది చిన్నారులు, కోటి మంది బాలింతల కోసం అంగన్వాడీ 2.0

-దేశవ్యాప్తంగా 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్?ల ఏర్పాటు

-పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం

-బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు

-కంది, మినుములు, మసూర్‌లను కొనుగోలు చేయనున్న కేంద్రం

-పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం

-కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు. ఇది 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం.

-ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన కార్యక్రమాన్ని ప్రకటించిన కేంద్రమంత్రి

-దేశంలో వెనుకబడిన జిల్లాలో వ్యవసాయానికి ప్రోత్సాహం

-గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన. ఇది 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి.

-ఎంఎస్ఎంఈలకిచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంపు

-స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంపు

-బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం

-అధికోత్పత్తి వంగడాల కోసం ప్రత్యేక జాతీయ మిషన్

-2024 జులై నుంచి వందకుపైగా అధికోత్పత్తి వంగడాలు విడుదల

-పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో ప్రత్యేక మిషన్

-పత్తి రైతులకు మేలు చేసేలా దీర్ఘకాలిక లక్ష్యాలతో జాతీయ పత్తి మిషన్

-రాష్ట్రాలకు రూ.1.5 లక్షల కోట్లు కోట్ల రుణాలు

-50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు

-సంస్కరణల అమలు చేస్తే ప్రోత్సాహకాలు

-గిగ్ వర్కర్లకు గుర్తింపు కార్డులు

-ఈ-శ్రమ్ పోర్టల్ కింద నమోదు

-కోటి మంది గిగ్ వర్కర్లకు పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పన

-ఎగుమతుల్లో 45 శాతం వరకు ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం

-ఎంఎస్ఎంఈలకు వచ్చే ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు

-27 రంగాల్లో స్టార్టప్‌లకు రుణాల కోసం ప్రత్యేక కార్యాచరణ

-నమోదు చేసుకున్న సూక్ష్మ సంస్థలకు రూ.5 లక్షలతో క్రెడిట్ కార్డు

-సూక్ష్మ సంస్థలకు తొలి ఏడాది 10 లక్షల వరకు క్రెడిట్ కార్డులు

-ఎంఎస్ఎంఈలకు రూ.10 వేల కోట్లతో ఫండ్ ఆఫ్ ఫండ్ ఏర్పాటు

-BNS స్ఫూర్తితో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తాం

-టిగేషన్లను తగ్గించేలా ఇన్‌కమ్ ట్యాక్స్ విధానం

-మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో ఉంచుకుని వ్యక్తిగత పన్ను విధానం

-సీనియర్ సిటిజన్లకు TDS మినహాయింపు రూ. 50వేల నుంచి రూ. 1లక్షకు పెంపు

-అప్‌డేటెడ్ ఇన్‌కమ్ ట్యాక్స్ నమోదుకు నాలుగేళ్లు పొడిగింపు

-ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం FDI లకు అనుమతులు.

# వైద్య విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త ప్రకటించారు.





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ.......

దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచేందుకు కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలియజేశారు.

2025 బడ్జెట్‌లో ఈ విషయాన్ని వెల్లడించిన సీతారామన్ వచ్చే ఏడాది నుంచి ప్రతి సంవత్సరం కనీసం 10,000 వైద్య సీట్లు పెంచనున్నట్లు తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాలలో మొత్తం 75,000 వైద్య సీట్లు పెంచే యోచనలో ఉన్నామని చెప్పారు.

అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT)లు కూడా ఈ బడ్జెట్‌లో కీలకమైన ప్రకటనలు అందుకున్నాయి. సీతారామన్ తెలిపినట్లుగా, ఈ IIT లలో సీట్ల సంఖ్యను రాబోయే 10 సంవత్సరాలలో వందశాతం పెంచనున్నట్లు ఆమె ప్రకటించారు.

2014 తరువాత ఏర్పాటు చేసిన ఐదు ఐఐటీలకు అదనపు మౌలిక సదుపాయాలు అందించి సుమారు 6,500 విద్యార్థులకు లాభం కలగాలని ఆమె చెప్పారు.

ఇంకా, నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ వెల్లడించారు. “Make IN India , Make For The World” కార్యక్రమాలకు అనుగుణంగా, యువతను తగిన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఈ కేంద్రాలు కీలకపాత్ర పోషించనున్నాయని చెప్పారు. అదనంగా, సుమారు రూ.500 కోట్లతో “AI For Education” పై ఒక ప్రత్యేక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయనున్నారు.

# విద్యుత్ షాక్ తో గీతా కార్మికుని మృతి





ప్రజా స్వేచ్ఛ,సంగెం

తాటిచెట్టు పై విద్యుత్ షాక్ కు గురి కావడంతో గీతా గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం రాత్రి సంగెం మండలంలోని ఆశాలపల్లి గ్రామ సమీపంలో జరిగింది. ఆశాలపల్లి గ్రామానికి చెందిన పంతంగి రాజు వయస్సు (38) గ్రామ సమీపంలో బావిల కాడి కరెంటు లైన్ 11 కెవి కరెంటు తీగలు లైను తాటి చెట్టుకు కొంచెం దగ్గరగా ఉన్నదన్న విషయాన్ని మరిచి తాడిచెట్టు ఎక్కి మట్టలు కోస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై తాటి చెట్టు పైనే మరణించినట్టు స్థానికులు చెపుతున్నారు. పంతంగి రాజు మృతదేహాన్ని ఎం జి ఎం తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుని భార్య పంతంగి మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు కలెక్టర్ హనుమంతరావు

ఆలేరు,ప్రజా స్వేచ్ఛ



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వరంగల్ ,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 3వ తేదీ సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

# మోత్కూర్ మున్సిపల్ కమీషనర్ గా సతీష్ కుమార్

ఆలేరు , ప్రజా స్వేచ్ఛ




యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీకి కమీషనర్ గా శనివారం రోజు భాధ్యతలు చేపట్టిన సతీష్ కుమార్. వీరు గతంలో సూర్యాపేట మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి ప్రమోషన్ లో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీకి కమీషనర్ గా వచ్చారు. భాధ్యతలు చేపట్టిన సందర్భంగా మున్సిపల్ సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

# ‘కాటమయ్య’ కరుణించు..

-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ వీడుకోలు

-శ్రీ సురమాంబ కంఠమహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే



కేసముద్రం, ప్రజా స్వేచ్ఛ

కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామములో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య) కళ్యాణ మహోత్సవంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.బంధు మిత్రులు మరియు గ్రామస్తులు ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలకు అందరికీ కాటమయ్య పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్ ,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి దయాకర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,యూత్ అధ్యక్షులు సురేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,జిల్లా నాయకులు,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల వారీగా రైతు భరోసా నగదు బదిలీ..
# ఎల్లుండి నుండి అకౌంట్లోకి డబ్బులు..!!




ప్రజా స్వేచ్ఛ

రైతు భరోసా విషయంలో గత కొద్ది రోజులుగా అందరిలో అనేక అనుమానాలు ఉండగా, వాటిపై ఓ క్లారిటీ అయితే వచ్చింది. రైతు భరోసా పథకం నిధులు జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల వెల్లడించారు.రైతు భరోసా నిధుల విడుదల రెవెన్యూ గ్రామాల వారీగా జరుగుతుంది కనుక కొన్ని జిల్లాలలో మండలానికి ఒకటి కంటే ఎక్కువ గ్రామాల సంఖ్య కనపడుతుందని తుమ్మల స్పష్టం చేశారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా నిధుల జమకూడా కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా నిధులను జమచేస్తామని ఆయన స్పష్టం చేశారు. సాగుయోగ్యం కాని భూముల గుర్తింపు సర్వేకొనసాగుతుందని ఆయన వివరించారు.గ్రామాల వారీగా రైతు భరోసా నగదు బదిలీ.. ఎల్లుండి నుండి అకౌంట్లోకి డబ్బులు..!!గ్రామాల వారీగా..జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 563 గ్రామాల్లో ఈ పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. సొంత నియోజవకర్గం కొండగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ నాలుగు పథకాలను ప్రారంచించారు. ఆ మరుసటి రోజే లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి.మిగిలిన గ్రామాల్లో రోజు విడిచి రోజు 40 రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. మార్చి 31లోగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.ఫిబ్రవరి 3 నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనుంది. రైతు భరోసా పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారు. ఎకరాకు పంట పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వనుండగా.. తొలి విడత సొమ్ము కింద ఎకరాకు రూ.6 వేలు జమ చేయనున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులని 600 గ్రామాలలోనే కాకుండా అంతకు రెట్టింపు గ్రామాలలో చేసే అవకాశం ఉంది. ముందు గ్రామాలలోనే ఈ రెండు స్కీమ్స్ అమలు చేయాలని ప్రభుత్వం యోచన చేస్తున్నట్టుగా తెలుస్తుంది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## హెూంగార్డు మంత్రి ఈశ్వర్ కు ఘన సన్మానం.



మహేశ్వరం, ప్రజా స్వేచ్ఛ

మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు మంత్రి ఈశ్వర్ కు కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించడంతో పెండ్యాల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు పెండ్యాల ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గతంలో సరూర్ నగర్ పీఎస్ పరిధి లోని చెరువు కట్ట వద్ద ఉద్యోగం నిర్వహిస్తున్న సందర్భంలో ఎంతో మంది జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలని చెరువులో దూకిన 23 మందిని తన ధైర్య సాహసాలతో వారిని రక్షించారు. ఎంతోమంది ప్రాణాలను తన ధైర్య సాహసాలతో రక్షించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన హెూంగార్డు ఈశ్వర్ చేస్తున్న ధైర్య సాహసాలను మెచ్చుకొని కేంద్ర ప్రభుత్వం ఆయనకు ప్రధానమంత్రి( లైఫ్ సేవింగ్) అవార్డు ను ప్రకటించడంతో పెండ్యాల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు ఆయనను ఘనంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల బిజెపి పార్టీ నాయకులు మంత్రి ముత్యం, అయిల్ల యాదయ్య గౌడ్, శ్రీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింహ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్య ప్రమాణాల మెరుగు పరచాలి ఎం.ఈ.ఓ తరి రాము



నాగార్జునసాగర్,ప్రజా స్వేచ్ఛ

విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎం.ఈ.ఓ తరి రాము అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్ని విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్య అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బోధన శిక్షణ తీసుకున్న ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు గగనేశ్వరి వారి తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు 5000 రూపాయలతో తయారు చేసిన బ్యాడ్జీలు బెల్టులను విద్యార్థులకు అందజేశారు .అనంతరం పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన అటెండర్ నీలమ్మను శాలువా పూలమాలతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ శేషు ఉపాధ్యాయులు రమణి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు




ఇబ్రహీంపట్నం, ప్రజా స్వేచ్ఛ

. ఇబ్రహీంపట్నం మండలంలోని ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా మండల వ్యవసాయ అధికారి రాజకుమార్ తనిఖీ చేశారు స్టాక్ రిజిస్టర్లు బిల్లు పుస్తకాలు ధరల పట్టికలను ఈ పాస్ యంత్రాలను పరిశీలించారు ఈ పరిశీలనలో ఎర్రండి గ్రామంలో శ్రీ శ్రీనివాస ఫర్టిలైజర్ దుకాణంలో ఒక రైతుకు అధిక మొత్తంలో యూరియాను అమ్మినందుకు గాను.షోకాజ్ నోటీస్ అందజేసి లైసెన్సు నిలిపివేయడానికి సహాయ వ్యవసాయ సంచాలకులు కోరుట్ల వారికి ప్రతిపాదనలు పంపడం జరిగింది అదేవిధంగా వసుధ ఫర్టిలైజర్ భర్తీ పూర్ ఎఫ్ సి ఓ ప్రకారం రికార్డు లేనందున షోకజ్ నోటీస్ అందజేసి లైసెన్స్ నిలిపివేయడానికి సహాయ వ్యవసాయ సంచాలకులు కోరుట్ల వారికి ప్రతిపాదనలు పంపరు ప్రతి ఫర్టిలైజర్ దుకాణ దారులు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేస్తూ యూరియా మరియు ఫర్టిలైజర్ ఈ పీవో ఎస్ యంత్రాల ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని అధిక ధరలకు విక్రయించిన నిబంధనలు అతిక్రమించిన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని మండల వ్యవసాయ అధికారి వివరించడం జరిగింది

## ఈరోజు హయత్ నగర్ కోర్టులో న్యాయవాదులకు
## కోర్టు డైరీలు మరియు క్యాలెండర్ ల పంపిణీ



-బొడ్డు బిక్షపతి గౌడ్.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

ఈరోజు హయత్ నగర్ కోర్టులో బొడ్డు బిక్షపతి గౌడ్ అధ్యక్షులు హయత్ నగర్ కోర్ట్ మరియు టీపీసీసీ లీగల్ సేల్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా గారి ఆధ్వర్యంలో న్యాయవాదులకు డైలీ మరియు కోర్టు క్యాలెండర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ గారు మాట్లాడుతూ హయత్ నగర్ కోర్టు 20 సంవత్సరంల చరిత్రలో ఇదే మొట్టమొదటిసారి అని డైరీలను మరియు క్యాలెండర్లను న్యాయవాదులకు ముద్రించి పంపిణీ చేయడం జరిగిందని, అతి త్వరలో హైకోర్టు జస్టిస్ చేతుల మీదుగా నూతన బార్ అసోసియేషన్ను ప్రారంభించడం జరుగుతుందని ఈ సంవత్సరం హయత్ నగర్ కోర్ట్ చరిత్రలోనే లెక్కించదగ్గ విషయమని, హయత్ నగర్ కోర్టులో అభివృద్ధి చాలా వేగంగా జరుగుతుందని అతి త్వరలో కొన్ని కొత్త కోట్లు కూడా ప్రారంభించడం జరుగుతుందని నూతన జడ్జిల నియామకం కూడా అతి త్వరలో జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు ఉపాధ్యక్షులు అంకూరి రవి, ప్రధాన కార్యదర్శి నందుడి సంతోష్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి బండి నరేష్ గ్రంథాలయ కార్యదర్శి మేకల సతీష్, కోశాధికారి తూర్పునూరు ఈశ్వర్ గౌడ్, మహిళా కార్యదర్శి తూము సరిత కార్యనిర్వాహక సభ్యులు పొట్లపల్లి యాదయ్య గౌడ్, సింగపంగు రాజేష్, వేదం సాయి కృష్ణ, సునగంటి జయసుధ మరియు సీనియర్ న్యాయవాదులు మోడెమ్ ప్రభాకర్ గౌడ్, కూరపాటి వెంకటేశ్వర్లు, గజ్జలు సైదిరెడ్డి, టీ.సత్తయ్య, మంచాల శంకర్, కోర్టు సూపరింటెండెంట్ దార రాములు, కోర్టు సిబ్బంది సాంబ, రతన్, మహిళా సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఇతర న్యాయవాదులు పాలుగోన్నారు.

## కేసముద్రం మండలంలో ఎన్ఓపిపిఏ-2025 క్యాలెండర్ ఆవిష్కరణ



కేసముద్రం,ప్రజా స్వేచ్ఛ

నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్( ఎన్ఓపిపిఏ )-2025క్యాలెండర్ ను కేసముద్రం మండల నాయి బ్రాహ్మణసేవా సంఘ అధ్యక్షులు లింగాల నేతాజీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా లింగాల నేతాజీ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులంతా కూడా ఐకమత్యంగా ఉండి కుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. నాయి బ్రాహ్మణులు అన్ని రంగాలలో ఉన్నతమైనటువంటి స్థాయిలో ఉండాలని 55 సంవత్సరాలు దాటినటువంటి నాయి బ్రాహ్మణ కులస్తులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం,మరియు ఇందిరమ్మండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగాల రమేష్, మండల బాధ్యులు సింగారపు సురేందర్, జంపాల అంజయ్య,జంపాల రామ్మూర్తి, జంపాల లక్ష్మీనారాయణ, లింగాల నరసయ్య,లింగాల సుదర్శన్, జంపాల విక్రం,నాగవల్లి రఘు,లింగాల యాకన్న,లింగాల రమేష్, లింగాల రాజు,కొత్తపల్లి ప్రవీణ్,జంపాల రాము, ఆదర్శ,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసానికి ఇలా నిర్మలమ్మ బడ్జెట్ రిలీఫ్..!



వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌కు సమర్పించారు. భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళుతున్నారు. విదేశాల్లో ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళుతున్న భారతీయ విద్యార్థులకు నిర్మలా సీతారామన్ పన్నుల్లో రాయితీ కల్పించారు. విదేశీ చెల్లింపుల మీద టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టీసీఎస్)ను సవరించారు. సవరించిన టీసీఎస్ ప్రభావం విదేశాల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులపై ఎలా ఉంటుందో తెలుసుకుందామా..!

**విదేశీ చెల్లింపులపై రివైజ్డ్ టీసీఎస్ రేట్స్ ఇలా..**

విదేశీ విద్యాభ్యాసం కోసం గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థలు, ధృవీకృత చారిటబుల్ సంస్థల నుంచి తీసుకున్న విద్యా రుణాలకు ఆదాయం పన్ను చట్టంలోని 80ఈ సెక్షన్ వర్తిస్తుంది.

- రూ.7 లక్షల వరకూ విదేశీ చెల్లింపులకు టీసీఎస్ వర్తించదు.
- రూ.7 లక్షలపై చిలుకు విదేశీ చెల్లింపులకు టీసీఎస్ వర్తించదు.
- విద్యాయేతర అవసరాల కోసం / 80ఈ సెక్షన్ కిందకు రాని సంస్థ నుంచి తీసుకున్న విద్యారుణం రూ.7 లక్షలు దాటితే 5 శాతం టీసీఎస్ వర్తిస్తుంది.
- ఆదాయం పన్ను చట్టం 206సీ (ఐజీ) సెక్షన్ కింద ఒక ఆర్థిక సంవత్సరంలో విద్యార్థి రూ. 7 లక్షల వరకూ తీసుకున్న రుణంపై ఆథరైజ్డ్ డీలర్లు తప్పనిసరిగా 0.5శాతం టీసీఎస్ వసూలు చేస్తారు. ఆదాయం పన్ను చట్టంలోని 80ఈ సెక్షన్ కింద విద్యార్థులు తీసుకునే విద్యా రుణం రూ.7 లక్షలు దాటితే 0.5 శాతం టీసీఎస్ చెల్లించాల్సి ఉంటుంది.

టీసీఎస్ రేట్ల తగ్గింపుతో విదేశాల్లో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు, వారి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది. విదేశీ ఉన్నత విద్యాభ్యాసం సులభతరం అవుతుంది. భారతీయ విద్యార్థుల విద్యాభ్యాసం, వృత్తి నైపుణ్య విభాగాలను బలోపేతం చేయాలని కేంద్ర బడ్జెట్ (2025-26)లో నిర్దేశించారు.

## ఎయిర్ ఇండియాకు భారీ షాక్..

**-రూ.30 లక్షల పెనాల్టీ విధించిన డీజీసీఏ..!**




టాటా సన్స్ గ్రూప్ ఆధ్వర్యంలోని ఎయిర్ ఇండియాపై పౌర విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ రూ.30లక్షల పెనాల్టీ విధించింది. రెగ్యులేటరీ నిబంధనలను పూర్తి చేయకుండానే ఒక పైలట్‌ను విమానం నడిపేందుకు ఎయిర్ ఇండియా అనుమతించిందని డీజీసీఏ విచారణలో తేలింది. గతేడాది జూలై ఏడో తేదీన ఒక పైలట్ తప్పనిసరిగా పాటించాల్సిన రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించి మూడు విమానాల టేకాఫ్, లాండిగ్ చేశాడని డీజీసీఏ పేర్కొంది. ఇది సివిల్ ఏవియేషన్ రిక్వైర్మెంట్ నిబంధనలు- పేరా 3ని ఉల్లంఘిచడమేనని స్పష్టం చేసింది.ఈ విషయమై గత నెల 13న జారీ చేసిన షోకాజ్ నోటీసుకు ఎయిర్ ఇండియా ఇచ్చిన జవాబు సంతృప్తికరంగా లేదని డీజీసీఏ తెలిపింది. ఇక ఎయిర్ ఇండియా యాజమాన్యం సీఏఈ విండో వస్తున్న పలు అలర్ట్‌లను పట్టించుకోవడం లేదని డీజీసీఏ తన ఆదేశాల్లో పేర్కొంది. దీంతో ఎయిర్ క్రాఫ్ట్ రూల్స్ 1937లోని 162వ నిబంధన కింద ఎయిర్ ఇండియాపై రూ.30 లక్షల పెనాల్టీ విధిస్తున్నట్లు తెలిపింది.

## జనవరి జీఎస్‌టీ వసూళ్లలో 12.3 శాతం గ్రోత్..!

తేడాదితో పోలిస్తే జనవరిలో జీఎస్టీ వసూళ్లు 12.3 శాతం వృద్ధి చెంది రూ.1.96 లక్షల కోట్లకు చేరుకున్నాయి. పండుగల సీజన్ తర్వాత వాడకం నెమ్మదించడంతో 2023తో పోలిస్తే 2024 డిసెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 7.3 శాతం వృద్ధితో రూ.1.77 లక్షల కోట్ల వద్ద నిలిచాయి. 2024 నవంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 8.5 శాతం పెరిగినా, డిసెంబర్‌లో నెమ్మదించాయి.ఇక మొత్తం జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.36,100 కోట్లు, స్టేట్ జీఎస్టీ రూ.44,900 కోట్లు, ఐజీఎస్టీ వసూళ్లు రూ.1.01 లక్షల కోట్లు, జీఎస్టీ సెస్ వసూళ్లు రూ.13,400 కోట్లు నమోదయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ వసూళ్ల రూపంలో ఆదాయం 11 శాతం వృద్ధి చెంది రూ.11.78 లక్షల కోట్లకు చేరుతుందని కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌కు సమర్పించిన బడ్జెట్‌లో తెలిపింది.




## గంభీర్ స్ట్రాటజీని తప్పుపట్టిన పీటర్సన్

**-ఆటగాళ్లకు స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ ఇవ్వాలని సూచన**



టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ అమలు చేస్తున్న ఒక స్ట్రాటజీని ఇంగ్లాండ్ మాజీ స్టార్ కెవిన్ పీటర్సన్ తప్పుపట్టాడు. అలా చేయడం సరికాదని విమర్శించాడు. ముఖ్యంగా మూడో టీ20లో టీమిండియా ఓటమికి పరోక్షంగా ఆ స్ట్రాటజీ కారణమైందని తెలిపాడు. ఆ స్ట్రాటజీ ఏంటో కాదు.. లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్.. మూడో టీ20లో ఈ పద్ధతితోనే ఇండియా భంగపాటుకు గురైందని ఇప్పటికే పలువురు మాజీలు విమర్శించాడు. తాజాగా పీటర్సన్ కూడా అందులో చేరాడు. ఓపెనర్లుగా వస్తున్న అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ లు ఒకరు కుడిచేతి వాటం కాగా, మరొకరు ఎడమ చేతివాటం కలిగిన బ్యాటర్లు. అయితే వీరిలో ఎవరు ఔటైతే వారి ప్లేసులో అదే చేతి వాటం కలిగిన బ్యాటర్లు బరిలోకి దిగాలన్నది ఈ రూల్. ఈ కారణంగానే నెం.3లో ఎవరు ఆడాలన్న అంశంపై పీటముడి పడుతోంది. రెండో టీ20లో అజేయ ఫిఫ్టీతో జట్టును గెలిపించిన తెలుగు కుర్రాడు తిలక్ వర్మను మూడో టీ20లో అదే స్థానంలో బ్యాటింగ్ కు పంపలేదు. అతనికి బదులుగా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ను పంపించారు. అయితే అతను త్వరగానే వెనుదిరిగాడు. అలా, ఒక్కో బ్యాటర్ అవుతున్న కొద్ది, అదే చేతివాటం గల బ్యాటర్లు క్రీజులోకి రావడాన్ని తప్పుపట్టాడు. ఈక్రమంలో స్పెషలిస్టు బ్యాటర్ అయిన ధ్రువ్ జురెల్ నెం.8లో బ్యాటింగ్ కు దిగాల్సి వచ్చింది. అతని కంటే ముందు బ్యాటింగ్ కు దిగిన ఆల్ రౌండర్లు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ బంతులు వేస్ట్ చేశారు. దీంతో భారత్ ఓటమిపాలైంది. నిజానికి ధ్రువ్ కాస్త ముందు దిగితే ఫలితం వేరేలా ఉండేదని అభిమానులు చర్చించుకుంటున్నారు. ధ్రువ్ లాంటి స్పెషలిస్టు బ్యాటర్ ను నెం.8లో ఆడించడం ఏంటో తనకు అర్థం కాలేదని, ఇలా లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం బ్యాటింగ్ ఆర్డర్ ను దెబ్బతీసుకునడం సరికాదని పీటర్సన్ పేర్కొన్నాడు. ఇక తరచూ జట్టులో బ్యాటింగ్ స్థానాలను మార్చకూడదని, ఆటగాళ్లకు స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ ఇవ్వాలని పీటర్సన్ సూచించాడు. లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం జట్టు బ్యాటింగ్ ఆర్డర్ ను అస్థిరపరచడం కరెక్టు కాదని, నాణ్యమైన బ్యాటర్లకు ఎక్కువ బంతులు ఆడే అవకాశం కల్పించాలని సూచించాడు. ఇక శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో భారత టీమ్ మేనేజ్మెంట్ ఇలాంటి ప్రయోగాలకు పోలేదు. అవసరానికి తగిన విధంగా వ్యవహరించి మంచి ఫలితాన్ని రాబట్టింది. ఈ టీ20లో ఇంగ్లాండ్ పై 15 పరుగులతో నెగ్గిన ఇండియా, 3-1తో సిరీస్ ను కైవసం చేసుకుంది

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు

**-కొందరు తమ లిమిట్స్?ను దాటుతున్నారు**
**-పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ**





టీమ్ఇండియాపై వీలు చిక్కినప్పుడల్లా సెటైర్లు వేస్తుంటారు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ. సందర్భం ఏదైనా సరే ఆయన దాన్ని భారత్‌తో ముడిపెట్టి మాట్లాడుతుంటారు. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్టేడియాలు ఎప్పటికి రెడీ అవుతాయన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ఆయన, ఆ సమయంలోనూ భారత్‌పై తనకున్న ఆక్రోశాన్ని బయపెట్టారు. "బయట నుంచి కామెంట్లు చేసే కొందరు తమ లిమిట్స్?ను దాటుతున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. స్టేడియాలు ఇంకా పూర్తి కాలేదని, పాక్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోతుందంటూ బోర్డర్‌కు అవతలి నుంచి కూడా చాలా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే, పీసీబీ అధ్యక్షుడిగా నేను మీకు హామీ ఇస్తున్నాను. ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా ట్రై సిరీస్‌ను కూడా మేము గ్రాండ్?గానే నిర్వహిస్తాం. మేం చేసే ఈ ఏర్పాట్ల గురించి ఎన్ని కామెంట్లు వచ్చినా సరే అస్సలు వెనకడుగు వేయం. రాత్రింబవళు పీసీబీ అధికారులు దీని కోసం ఎంతగానో కష్టపడుతున్నారు. అన్ని జట్లకూ ఘనంగా స్వాగతం పలికేందుకు మేము సంసిద్ధమవుతున్నాం. వారి సేఫ్టీకి మేము బాధ్యత వహిస్తాం. టోర్నీ నిర్వహణకు మా నుంచి ఎటువంటి ఆటంకాలు లేకుండానే చూస్తున్నాం" అని నక్వీ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 16న లాహోర్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నట్లు నక్వీ తెలిపారు. గత సంప్రదాయాలకు భిన్నంగా ఈసారి కెప్టెన్లతో ఫొటోషూట్‌లు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు ఉండవని, కొన్ని జట్ల ట్రావెలింగ్ షెడ్యూల్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఓపెనింగ్ సెరిమనీకి సభ్య దేశాల క్రీడా మంత్రులతో పాటు కొందరు అధికారులకు ఆహ్వానం పంపిస్తామని అన్నారు. ఆతిథ్యదేశంగా అది తమ బాధ్యత అని పేర్కొన్నారు. భారత్ ప్రతినిధులను ఈ వేడుకకు పిలవనున్నట్లు తెలిపారు.

# స్పోర్ట్స్

## హార్దిక్ పాండ్య టీ20ల్లో 1500 పరుగుల పరుగులు




భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య తాజాగా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 1500 పరుగుల పరుగులు, 50 వికెట్లతోపాటు కనీసం ఐదు ఫిఫ్టీలు చేసిన తొలి భారత ప్లేయర్ గా నిలిచాడు. శుక్రవారం ఇంగ్లాండ్ తో జరిగిన నాలుగో టీ20లో పాండ్యా ఈ ఘనత సాధించాడు. 79/5తో జట్టు క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు బ్యాటింగ్ కు దిగిన పాండ్యా.. 27 బంతుల్లోనే అర్థ సెంచరీ చేశాడు. ఓవరాల్ గా 30 బంతుల్లో 53 బాదిన సంగతి తెలిసిందే. ఇందులో నాలుగు ఫోర్లు, కళ్లు చెదిరే నాలుగు సిక్సర్లు కూడా ఉన్నాయి. మరో ఆల్ రౌండర్ శివమ్ దూబేతో కలిసి భారత్ భారీ స్కోరు సాధించేందుకు బాటలు వేశాడు. ఈ క్రమంలో టీ20ల్లో అరుదైన ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇప్పటికే ఈ జాబితాలో ముగ్గురు అంతర్జాతీయ ప్లేయర్లు చోటు సాధించారు. తొలుత బంగ్లాదేశ్ కు చెందిన స్టార్ ఆల్ రౌండర్ షకీబల్ హసన్ చోటు దక్కించుకున్నాడు. ఆ తర్వాత ఆఫ్గానిస్తాన్ కు చెందిన మహ్మద్ నబీ, జింబాబ్వేకు చెందిన సికిందర్ రాజా ఈ జాబితాలో స్థానం సంపాదించారు. తాజాగా హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్ లో ఫిఫ్టీ చేయడం ద్వారా ఈ ఘనత సాధించాడు. వైట్ బాల్ క్రికెట్ లో తిరుగులేని ఆల్ రౌండర్ గా ఎదిగిన పాండ్యా.. అటు బ్యాట్, ఇటు బంతితోనూ సత్తా చాటి టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఇక మూడో టీ20లో చివరివరకు నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడని విమర్శల పాలయ్యాడు. స్లోగా ఆడటంతో ఆ మ్యాచ్ లో భారత్ ఓడిపోయిందన్న విమర్శలకు తన బ్యాట్ తో తగిన రీతిలో జవాబిచ్చిన పాండ్యా.. కేవలం 27 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. టీ20ల్లో భారత్ తన జోరును ప్రదర్శిస్తోంది. ఈ ఏడాది సొంతగడ్డపై తొలి టీ20 సిరీస్ ను భారత్ సాధించింది. సొంతగడ్డపై భారత్ కిది వరుసగా 17వ టీ20 సిరీస్ కావడం విశేషం. శుక్రవారం పుణేలో జరిగిన నాలుగో టీ20లో ఇంగ్లాండ్ పై 15 పరుగులతో విజయం సాధించింది.




# ‘తండేల్’ ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా..

-మళ్లీ ఎప్పుడంటే.?

నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా నేడు ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వేడుక రేపటికి వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ”ది ఐకానిక్ తండేల్ జాతరను రేపటికి వాయిదా వేస్తున్నాం. ఈవెంట్ భారీ స్థాయిలో ఉంటుంది. ఈ పాలి యాట గురితప్పేదే లేదేస్” అంటూ పోస్ట్ పెట్టింది. ఇక ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్న విషయం తెలిసిందే.

# శ్రీలీల డేట్స్ ఖాళీ లేవట..

## – రవితేజ మాస్ జాతర షూట్ పరిస్థితేంటో మరి..?

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల . లీడింగ్ హీరోలతో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్న ఈ భామ చేస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి రవితేజ 75 . టాలీవుడ్ యాక్టర్ రవితేజ హీరోగా నటిస్తోన్న ఈ మూవీ మాస్ జాతర టైటిల్‌తో వస్తోంది.రవితేజ గాయం నుంచి కోలుకోవడంతో తిరిగి షూట్‌లో పాల్గొంటున్నాడు. అయితే చిత్రయూనిట్‌ను ఓ విషయం కలవరపెడుతోందట. శ్రీలీల డేట్స్ సర్దుబాటు చేసుకోలేక కొంచెం డైలామాలో పడిపోయిందన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో మాస్ జాతర షెడ్యూల్‌కు టైం కేటాయించే పరిస్థితిలో లేదట.ఈ నేపథ్యంలో శ్రీలీలకు సంబంధించిన చాలా సన్నివేశాలు పెండింగ్‌లో ఉండిపోవడంతో.. మాస్ జాతర చిత్రీకరణ ఆలస్యమవుతోందని ఇన్‌సైడ్ టాక్. బాలీవుడ్ డెబ్యూ తోపాటు 2025 క్యాలెండర్ ఇయర్‌తో బిజీగా షెడ్యూల్ పెట్టుకుంది శ్రీలీల. మరి డేట్స్ సర్దుబాటు చేసుకుని మాస్ జాతర షూట్‌కు టైం ఇస్తుందా..? లేదా..? అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ సినిమాతో సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నుడు. పేరు లక్ష్మణ భేరి.. ఆదాయం చెప్పను తియ్.. ఖర్చు లెక్క జెయ్యన్.. రాజ్యపూజ్యం అన్ లిమిటెడ్..అవమానం జీరో అంటూ ఇప్పటికే ఓ అప్‌డేట్ ఇచ్చి సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు సంగీతం




# ఆ స్టార్ హీరోకు కూతురిగా, ప్రేయసిగా నటించిన కీర్తి సురేష్..

## అలా పిలవద్దని చెప్పాడట..

సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో మహానటి సినిమాతు ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి.ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. చిన్నప్పుడు ఓ స్టార్ హీరోకు కూతురిగా నటించింది.ఆ తర్వాత కొన్నాళ్లకు అతడికే ప్రేయసిగా కనిపించింది. అగ్ర కథానాయికగా బిజీగా ఉన్న సమయంలో ఆ స్టార్ హీరో పిలిచి మరీ తనను అంకుల్ అని పిలవద్దని చెప్పారట. ఇంతకీ ఆ హీరో ఎవరో తెలుసా.. అతడే మలయాళీ నటుడు దిలీప్. 2002లో దిలీప్ హీరోగా నటించిన చిత్రం కుబేరన్. ఇందులో అతడు ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకుంటాడు. అందులో ఒకరు కీర్తి సురేష్. ఆ తర్వాత కొన్నాళ్లకు 2014లో వచ్చిన రింగ్ మాస్టర్ సినిమాలో దిలీప్ ప్రేయసిగా నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది.దిలీప్ సరసన హీరోయిన్ గా నటించేందుకు ఎక్కువగా ఆలోచించలేదని.. చిన్నప్పటి నుంచి అతడిని చూస్తూనే ఉన్నానని.. అతడేమి మారలేదని.. ఇప్పటికీ అలాగే ఉన్నాడని తెలిపింది. రింగ్ మాస్టర్ మూవీలో తనే తన గర్ల్ ఫ్రెండ్ అని తెలియగానే పిలిచి మరీ ఓ మాట చెప్పారట. చిన్నప్పుడు అంకుల్ అని పిలిచేదానివి.. ఇప్పుడు అలా పిలవద్దు.. కావాలంటే చేట్ట (అన్నయ్య) అని పిలవమని చెప్పారట. దీంతో సరే చేట్ట అని పిలిచినట్లు గుర్తు చేసుకుంది.





# తంగలాన్‌కి అరుదైన అవకాశం.

## – అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో విక్రమ్ మూవీ

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్ . కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది.తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492